

దీక్షలు ముగిసినా ..

సమ్మె కొనసాగింపు

నిరసన దీక్షల్లో సంక్రాంతి వేడుకలు


మాట్లాడుతున్న యూనియన్ గౌరవాధ్యక్షులు వాడ గంగరాజు

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: సమస్యలపై వీరోచితంగా పోరాడుతున్న అంగన్వాడీల నిరవధిక దీక్షలు గురువారం నాటికి ముగిశాయి. కలెక్టరేట్ ఎదుట నిరవధిక దీక్షలు ముగిసినా ప్రాజెక్టుల స్థాయిలో నిర్వహిస్తున్న దీక్షలను కొనసాగిస్తామని అంగన్వాడీ యూనియన్స్ పిలుపు మేరకు ప్రాజెక్టు స్థాయిలో అంగన్వాడీలు దీక్షలను కనసాగిస్తున్నారు. ప్రభుత్వం తమ ప్రధాన డిమాండ్లపై స్పష్టమైన హామీ ఇచ్చేంత వరకు దీక్షలను కొనసాగిస్తామని అంగన్వాడీ యూనియన్ నేతలు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ప్రభుత్వ తీరులో మార్పు రాకుంటే తెలుగువారి పెద్ద పండగ సంక్రాంతి దీక్షా శిబారాల్లోనే జరుపుకుంటామని యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు లలిత, షకిల ప్రభుత్వాన్ని హెచ్చరించారు. మొండిగా వ్యవహరించకుండా అంగన్వాడీల సమస్యలపై ప్రభుత్వం స్పష్టమైన హామీ ఇవ్వలన్నారు. గురువారం జిల్లా వ్యాప్తంగా ప్రాజెక్టు స్థాయిలో అంగన్వాడీలు రీలే దీక్షలను కొనసాగించారు. అంగన్వాడీలు చేపట్టిన సమ్మె 31 రోజుకు చేరింది. రిలే దీక్షలు 5 రోజులుగా జిల్లా కేంద్రంలో కొనసాగుతూ గురువారం కుప్పం, పలమనేర్ ప్రాజెక్టులు అంగన్వాడీలతో ముగించడం జరిగింది. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షుడు వాడ గంగరాజు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 31 రోజులుగా మహిళలను రోడ్ల మీద పడేసిందన్నారు. జిల్లా అంగన్వాడీలు జిల్లా కేంద్రంకి వచ్చి రాత్రింబగళ్లు చలికి లెక్కచేయకుండా పోరాడుతున్న ప్రభుత్వం మాత్రం ఏమాత్రం చల్లించకపోవడం సిగ్గుచేటు అన్నారు. ఇచ్చిన హామీలు అమలు కోసం ఇంత పోరాటం చేయాలా అని ప్రశ్నించారు. అంగన్వాడీలు చేపట్టిన సమ్మె ప్రారంభం నుంచి అనేక రకాల ఒత్తిడిలు తీసుకువచ్చిన అదరక, బెదరక అంగన్వాడీలు పోరాటానికి ముందుకు తీసుకెళుతున్నారు. చివరి అస్త్రంగా ప్రభుత్వం నోటీసులు ఇస్తూ భయభ్రాంతులకు గురి చేయడం సరేంది కాదన్నారు. నోటీసులను తీసుకోకపోవడంతో ఇండ్లకు, సెంటర్ల వద్ద అతికించి పైశాచిక ఆనందం పొందుతున్నారు. ప్రభుత్వం ఎందుకు ఈ సంఘటనలకు పాల్పడుతున్నదో అర్థం కాని పరిస్థితి ఉందని అన్నారు.

చిత్తూరు జిల్లాలో కుప్పం, నగరి, కార్వేటినగరం, చిత్తూరు, పలమనేరు, బైరెడ్డిపల్లి ప్రాజెక్టులలో కొంతమంది సిడిపివోలు, సూపర్వైజర్లు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ భయాందోళనలకు చేస్తున్నారు. బైరెడ్డిపల్లి ప్రాజెక్టులో ఏకంగా శిబిరం దగ్గరకు వెళ్లి సూపర్వైజర్లు బెదిరిస్తున్నారంటే ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు అని తెలిపారు. ప్రభుత్వం చెప్పిన పద్ధతుల్లో విధులు నిర్వహిస్తే ఎవరికీ అభ్యంతరం లేదు. అయితే చట్టవిరుద్ధంగా వాయిస్ మెసేజ్‌లు పెడుతూ బెదిరింపులకు పాల్పడుతూ వ్యవహరిస్తున్న వారిపై జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. మహిళలు రాత్రింబగళ్లు రిలేదీక్షలు కొనసాగించిన జిల్లాలోని అంగన్వాడీలందరికీ అభినందనలు తెలియజేశారు. ఇదే స్ఫూర్తితో సమస్యలు పరిష్కారం అయ్యేంత వరకు సమ్మెను కొనసాగించాలని పిలుపునిచ్చారు. స్థానికంగా ప్రాజెక్టుల వద్ద ఉన్న శిబిరాలు సమ్మె ముగించేంతవరకు కొనసాగుతాయి. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు లలిత సరళ, భారతి, పరిమళ సరస్వతిలతోపాటు కుప్పం పలమనేరు ప్రాజెక్టు నుంచి పాల్గొన్నారు.



పలమనేరులో..

పలమనేరు: నియోజకవర్గం ఐసిడిఎస్ కార్యాలయం ఆవరణలో గురువారం 31వ రోజూ అంగన్వాడీలు సమ్మెను కొనసాగించారు. ఈసందర్భంగా సిఐటియు జిల్లా నాయకులు గిరిధర్ గుప్తా, ఏఐటియుసి నాయకులు సుబ్రహ్మణ్యం, ఐఎఫ్‌టియు నాయకులు లక్ష్మీ, సమరశీల సరస్వతి మాట్లాడుతూ ప్రభుత్వం ఎస్మా ప్రయోగించినా, ఎన్ని నోటీసులు ఇచ్చిన వెనకడుగు వేసేది లేదని, సమ్మెను కొనసాగిస్తామని హెచ్చరించారు.

బైరెడ్డిపల్లి: మండల ప్రాజెక్ట్‌లో పనిచేస్తున్న అంగన్వాడీలు, హెల్పర్లు కలసి స్థానిక సచివాలయం వద్ద గురువారం 31వ రోజు సమ్మె కొనసాగించారు. తమ సమస్యలను పరిష్కరించేంత వరకు సమ్మెను కొనసాగిస్తామని అంగన్వాడీలు శకుంతల, సరోజ, రజిని, నాగవేణి తెలిపారు. ఇదిలా ఉండగా అంగన్వాడీలు వెంటనే విధులకు హాజరు కావాలని సచివాలయ సిబ్బంది ద్వారా అంగన్వాడీ సెంటర్లకు నోటీసులు అందించారు. నోటీసులు ఇచ్చినా తాము సమ్మెను ఆపేది లేదని అంగన్వాడీలు స్పష్టం చేశారు.


బైరెడ్డిపల్లిలో..

వ్యవసాయ పంపుసెట్లకు ససేమిరా..



- ఉచిత విద్యుత్‌కు మంగళం
- బ్యాంకు ఖాతాలు తెరిచేందుకు ముందుకు రాని రైతులు
- ఫలించని విద్యుత్‌శాఖ ప్రయత్నాలు

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్

కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ పంపుసెట్లకు మీటర్ల ఏర్పాటుకు కోసం తీవ్రకసరత్తు చేస్తోంది. ఎట్టిపరిస్థిల్లోనూ మీటర్ల ఏర్పాటుకు అంగీకరించేంది లేదంటూ రైతుల నుండీ తీవ్ర వ్యతిరేకత వస్తోందని ట్రాన్స్‌కో అధికారులే స్వయంగా చెబుతున్నారు. రైతు సంఘాలు, విపక్షాలు మొదటి నుండీ వ్యవసాయ పంపు సెట్ల ఏర్పాటును తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. రైతుల నుండీ విద్యుత్ బిల్లులు వసూలు చేయనప్పుడు మీటర్ల ఏర్పాటు ఎందుకని ప్రశ్నిస్తున్నాయి. రైతు సంఘాలు, రైతుల నుండి పెద్దఎత్తున వ్యతిరేకత వస్తుండంతో మీటర్ల ఏర్పాటుకు బ్యాంకు ఖాతాల తెరిపించుకు ట్రాన్స్‌కో అధికారులు అష్టకష్టాలు పడాల్సివస్తోంది. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో వ్యవసాయ సర్వీసులు 2,98.234 ఉన్నాయి.

వ్యవసాయ పంపుసెట్లకు మీటర్లు బిగించేందుకు విద్యుత్ పంపిణీ సంస్థలు తీవ్రప్రయత్నాలు చేస్తున్నా రైతుల నుండీ తీవ్రవ్యతిరేకత ఎదుర్కోవాల్సి వస్తోంది. బ్యాంకు ఖాతాలు తెరిపించేందుకు రైతులు వ్యక్తిగత వివరాలు అందించడం లేదు. ఖాతాలు తెరిపించడం పూర్తిచేసిన వెంటనే మీటర్లు బిగిస్తారనే భయంతో రైతుల్లో నెలకొంది. ఉచిత విద్యుత్‌కు మంగళం పాడేందుకే ప్రభుత్వం వ్యవసాయ పంపుసెట్లకు మీటర్లు బిగించేందుకు పూనుకుంటోందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం కుట్రపూరితంగా వ్యవహరిస్తోందని రైతులు మీటర్ల ఏర్పాటుపై వగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

రైతుల్లో ఆందోళన

ఖాతాలు తెరిపించే ప్రయత్నంలో భాగంగా రైతులు అడిగే ప్రశ్నలకు అధికారులు, సిబ్బంది సమాధానాలు చెప్పలేకపోతున్నారు. ప్రభుత్వం బిల్లులు చెల్లించని పక్షంలో తమ ఖాతాల నగదును బదిలీ చేసుకుంటే పరిస్థితి ఏమిటని ప్రశ్నిస్తున్నారు. బిల్లులు తామే చెల్లిస్తామంటున్న ప్రభుత్వం భవిష్యత్తులో హామీపై నిలబడుతుందన్న నమ్మకం ఏమిటని నిలదీస్తున్నారు. భవిష్యత్తులో ప్రభుత్వం మారితే కొత్త ప్రభుత్వం కట్టుబడి ఉంటారా అనే నమ్మకం లేదంటున్నారు. వీటికి సమాధానాలు చెప్పలేక విద్యుత్‌శాఖ అధికారులు తలలుపట్టుకుంటున్నారు.

బ్యాంకు ఖాతాలు కీలకం..

- పద్మనాభ పిళ్లై, ట్రాన్స్‌కో ఈఈ చిత్తూరు

వ్యవసాయ పంపుసెట్లకు మీటర్లు ఏర్పాటు చేయాలంటే రైతులు నుండీ బ్యాంకు ఖాతాలు తెరిపించాలి. వ్యక్తిగత వివరాలు ఇవ్వడం లేదు. మీటర్లు ఏర్పాటుకు పై నుండీఆదేశాలు వస్తున్నాయి. మీటర్ల ఏర్పాటు కోసం రైతులను ఒప్పించే ప్రయత్నం చేస్తున్నాం. రైతుల అంగీకారంతోనే మీటర్లు ఏర్పాటు చేస్తాం.


ట్రాన్స్‌కో ఈఈ పద్మనాభ పిళ్లై

హడావిడిగా ట్యాబ్‌ల పంపిణీ

- కొన్ని స్కూళ్లకు అందనే లేదు
- అడాప్టర్లు లేవు..
- ఇక ఇంటర్నెట్ అసలే లేదు..

ప్రజాశక్తి- పుంగనూరు

పేద విద్యార్థులకు ఉన్నత చదువులు అందించడమే లక్ష్యంగా బైజూస్ కంటెంట్ కలిగిన ట్యాబులను ప్రభుత్వం అందజేసింది. ఈ పంపిణీ నామమాత్రంగా మాత్రమే జరిగింది. ప్రపంచస్థాయికి పోటీపడేలా ప్రాథమికస్థాయి నుంచి విద్యార్థులను సన్నద్ధం చేసేందుకు అమెరికాకు చెందిన టోఫెల్ ఈటీఎస్‌తో ఒప్పందం చేసుకుని అరకొరగా విద్యార్థులకు ఉపయోగం లేని ట్యాబులను ప్రభుత్వం అందించింది. ప్రభుత్వ పాఠశాలల్లో 8వ తరగతి చదివే విద్యార్థులకు ప్రభుత్వం వరుసగా రెండో ఏడాది కూడా హడావిడిగా ట్యాబులను పంపిణీ చేసింది.



అయితే చాలా స్కూళ్లకు ఇంకా ట్యాబులు సరఫరా కాలేదు. ముఖ్యమంత్రి జన్మదిన సందర్భంగా కొన్ని పాఠశాల మాత్రమే ఇచ్చి ప్రారంభ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం వాటి పంపిణీ గురించి పట్టించుకన్న పాపాన పోలేదు. అలాగే ట్యాబ్‌కు సంబంధించిన అడాప్టర్లు కూడా ఇంకా విద్యార్థులకు చేరనేలేదు. వీటిని వినియోగించే టెక్నాలజీ గాని దాంట్లో డేటా గాని ఇంకా అందించడం లేదు. ట్యాబ్‌ల వలన విద్యార్థులకు ఏమాత్రం ఉపయోగం లేదని విద్యార్థులే చెబుతున్నారు. ట్యాబుల్లో బైజుస్ కంటెంట్ ఏమీ అర్థం కావడం లేదని, వాటిని చూసే సమయం కూడా తమకు లేదని దానికి సంబంధించిన శిక్షకులు కూడా లేరని, ఉపాధ్యాయులు అంతంత మాత్రం పరిజ్ఞానంతో చెప్పడం జరుగుతోందని చెబుతున్నారు. ముఖ్యంగా పాఠశాలల్లో ఇంటర్నెట్ సౌకర్యం లేక ఉపాధ్యాయుల చరవాణి నుంచి కనెక్ట్ చేసుకొని అరాకోర సమయం వాటికి కేటాయించి విద్యార్థులకు చెబుతున్నారు. ఇంటర్నెట్ కూడా ఉపాధ్యాయుల ఫోన్‌లో కనీసం 2 జిబి మాత్రమే ఉంటుంది. వైఫై కనెక్ట్ చేస్తే ఆ డేటా ఐదు నిమిషాలు మాత్రమే వస్తుంది.

గత విద్యా సంవత్సరంలో ఇచ్చిన ట్యాబులు చాలావరకు అప్డేట్ కావడం లేదని దానిలో ఉండే సబ్జెక్టు విషయాలు అర్థం కావడం లేదని పాఠశాలల్లో బోధనలకు మాత్రమే సమయం సరిపోతుందని ట్యాబ్‌ల వలన ఏమాత్రం ఉపయోగం లేదని విద్యార్థులు చెబుతున్నారు. ట్యాబులను వినియోగించడానికి ప్రత్యేకంగా ఒక పీరియడ్ పెట్టి దానికి శిక్షకులను తయారుచేసి వాళ్ళ ద్వారా మాత్రమే చెబితే ఉపయోగం ఉంటుందని చెబుతున్నారు. విద్యార్థులకు ఉపయోగం లేని బైజూస్ కంటెంట్ ఉపాధ్యాయ పోస్టులు భర్తీతోనే నాణ్యమైన విద్యను అందించవచ్చు. దివాలా తీస్తున్న బైజూస్ సంస్థకు అప్పనంగా వేలకోట్ల రూపాయలు కట్టపెట్టారు. ప్రభుత్వ పెద్దలు అవినీతిలో భాగంగానే రాష్ట్ర ప్రభుత్వం బైజూస్ ఏటా రూ.3200కోట్లు చెల్లించలా ఒప్పందం కుదుర్చుకున్నారు. కంటెంట్ లేని బైజూస్‌తో ఒప్పందం సరికాదని విద్యావంతులు మేధావులు విమర్శలు చేస్తున్నారు.

జీడీనెల్లూరులో 'మార్పు' రాజకీయం

'స్వామి'పై వ్యతిరేకత..

'కృపాలక్ష్మి' రాణించేనా..?

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

జీడీనెల్లూరు నియోజకవర్గంలో వైసిపి నాయకులు, కార్యకర్తలే ఈసారి నారాయణస్వామికి టిక్కెట్ ఇవ్వొద్దని గత ఏడాది నుంచి విముఖత చూపుతూనే ఉన్నారు. అదే నియోజకవర్గం తాజాగా పెనుమూరులో నారాయణస్వామి వ్యతిరేకులంతా సమావేశమై 'ఆ కుటుంబానికి టిక్కెట్ ఇవ్వొద్దు' అంటూ ప్లకార్డులతో నిరసన తెలపడమే కాకుండా, అధినేత జగన్ దృష్టికి తీసుకెళ్లారు. నారాయణస్వామికి టిక్కెట్ ఇస్తే ఓడించి తీరుతామన్న అక్కసుతో వారు ఉన్నారు. ఈ తరుణంలోనే జగన్ నారాయణస్వామిని తప్పించి, అతని కుమార్తె కృపాలక్ష్మికి టిక్కెట్ ఇవ్వడం వెనుక ఆంతర్యం ఏమిటో మరి. ఈ మార్పు రాజకీయం ఎంతవరకు రాణిస్తుందో. నారాయణస్వామిపై వ్యతిరేకులు కూతురు కృపాలక్ష్మిని కలుపుకుపోతారా? లేదా? అన్నది వేచి చూడాల్సిందే.

జీడీనెల్లూరు నియోజకవర్గం ఒకప్పుడు కాంగ్రెస్‌కు కంచుకోట. ఒక్కసారి మాత్రం గాంధీ టిడిపి నుంచి ఎంఎల్‌ఏగా గెలుపొందారు. ఎక్కువసార్లు మాజీ మంత్రి గుమ్మడి కుతూహలమ్మే ఎంఎల్‌ఏగా ఉంటూ వచ్చారు. అప్పట్లో వేపంజేరి నియోజకవర్గంగా ఉండేది. రిజర్వేషన్ నియోజకవర్గం కావడంతో అప్పట్లో కాంగ్రెస్‌లో సీనియర్ నేత జ్ఞానేంద్రరెడ్డికి ఆ నియోజకవర్గంలో పోటీచేసే అవకాశం లేకపోవడంతో విజయభాస్కర్‌రెడ్డి సిఎంగా ఉన్న హయాంలో జనరల్ స్థానమైన చిత్తూరు పార్లమెంట్‌కు జ్ఞానేంద్రరెడ్డి రెండుసార్లు ఎంపిగా గెలుపొందారు. ఆ తరువాత రాష్ట్ర విభజన, వైసిపి ఆవిర్భావంతో కాంగ్రెస్ కంచుకోట వైసిపికి కైవసం అయ్యింది. రెండు దఫాలు నారాయణస్వామి అక్కడ ఎంఎల్‌ఏగా గెలుపొందారు. తొలినుంచి నారాయణస్వామిపై వ్యతిరేకత ఉన్నప్పటికీ జగన్‌ను చూసి ఓట్లేశారన్నది అక్షర సత్యం. కరోనా కాలంలో నియోజకవర్గంలో చేసింది శూన్యం. ఒక్క టమోటా పండు కూడా పంచలేదు. డిప్యూటీ సిఎం అయినప్పటికీ ఒకే గ్రూప్‌కు సపోర్టు చేస్తూ రావడంతో, మరో గ్రూప్ దూరమవుతూ వచ్చింది. తెలివిగా 'పెద్దిరెడ్డి'తో మిత్రత్వం పెంచుకుని ఐదేళ్లపాటు డిప్యూటీ సిఎంగా పనిచేయగలిగారు. తాజాగా అతనిపై ఉన్న వ్యతిరేకత దృష్ట్యా, టిక్కెట్‌ను అతని పెద్ద కుమార్తె కృపాలక్ష్మికి ఇచ్చారు. అయితే జ్ఞానేంద్రరెడ్డి మాత్రం అతని కూతురుకు ఇచ్చినా ఈసారి ఆ కుటుంబాన్ని ఆదరించేది లేదని బహిరంగంగానే వ్యతిరేకత చాటుకున్నారు. ఈ సీటును ఆశించిన గుమ్మడి కుతూ హలమ్మ చెల్లి కొడుకు రాజేష్ సైతం వ్యతి రేకంగానే పని చేసే అవకాశం ఉంది. పాల సముద్రం ఎంపిపి ప్రకాష్ సైతం నారాయణస్వామికి వ్యతిరేకంగానే ఉన్నారు. కళత్తూరు నారాయణస్వామి సొంత మండలం కార్వేటినగరంలో మాత్రమే అంతోఇంతో అనుకూలంగా ఉంది. మిగిలిన పెనుమూరు, ఎస్ఆర్‌పురం, జీడీనెల్లూరు, పాలసముద్రం మండలాల్లో తీవ్ర వ్యతిరేకత ఉన్న నేపథ్యంలో కృపాలక్ష్మి వీరందరినీ ఎలా కలుపుకుపోతారో వేచి చూడాల్సిందే.



స్వచ్ఛ సర్వేక్షన్ 2023లో చిత్తూరుకు స్థానం

జాతీయ స్థాయిలో 143 వ ర్యాంకు - రాష్ట్రస్థాయిలో 9వ ర్యాంకు

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: స్వచ్ఛ సర్వేక్షన్ -2023లో చిత్తూరు నగరపాలక సంస్థ జాతీయస్థాయిలో మెరుగైన ర్యాంకు సాధించింది. స్వచ్ఛ సర్వేక్షన్ -2023 ఫలితాలను కేంద్ర ప్రభుత్వం గురువారం ప్రకటించింది. ఈ ఫలితాల్లో జాతీయ స్థాయిలో చిత్తూరు నగరపాలక సంస్థ 143 సాధించినట్లు నగర కమిషనర్ డాక్టర్ జె.అరుణ చెప్పారు. లక్ష నుంచి 10 లక్షల జనాభా కేటగిరీలో జాతీయ స్థాయిలో 446 నగరాలతో పోటీపడుతూ చిత్తూరు నగరపాలక సంస్థ 143వ సాధించింది. రాష్ట్రస్థాయిలో 31 నగరాలతో పోటీపడుతూ 9వ స్థానంలో నిలిచింది. స్వచ్ఛసర్వేక్షన్‌లో గత ఏడాది ర్యాంకు 153 కంటే 10 ర్యాంకులు మెరుగుపరచుకుంది. గత ఏడాది 382 నగరాలు పోటీ పడగా, ఈ ఏడాది 446 నగరాలు పోటీపడ్డాయి. జనాభా పరంగా మనకంటే ఎక్కువ జనాభా ఉన్న నగరాలతో దీటుగా పోటీపడుతూ పారిశుద్ధ్యం, ఇంటింటి చెత్త సేకరణ, డంపింగ్ యార్డ్ నిర్వహణ, ఓడిఎఫ్ ప్లస్, సిటిజన్ ఫీడ్బ్యాక్ కేటగిరీలో గతంలో కంటే మెరుగైన మార్కులు సాధించింది. 2022లో 3,433.86 మార్కులు సాధించగా.. 2023లో 5,174.45 మార్కులు సాధించింది. అమృత్ 2.0లో భాగంగా సివేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్, ఫీకల్ స్లడ్జ్ ట్రీట్మెంట్ ప్లాంట్లు మంజూరయ్యాయి. ఇవి పూర్తై అందుబాటులోకి వేస్తే మహానగరాలకు దీటుగా మరింత మెరుగైన ర్యాంకు సాధించే అవకాశం ఉంది. స్వచ్ఛ సర్వేక్షన్ 2023లో మెరుగైన ఫలితాలు సాధించడంపై కమిషనర్‌ప్రజలకు అభినందనలు తెలిపారు.

ఎస్సీ, ఎస్టీలకు మామిడి సాగుపై రాయితీలు

ఉద్యానవన శాఖ అధికారి సాగరిక

ప్రజాశక్తి- బంగారుపాళ్యం: ఎస్సీ, ఎస్టీలకు మామిడి సాగు పై 50 శాతం రాయితీలు పథకం ప్రారంభించారని మండలంలోని ఎస్సీ, ఎస్టీలో మామిడి సాగు చేసుకుంటున్న రైతులు ఈ పథకానికి దరఖాస్తు చేసుకోవాలని ఉద్యానవనశాఖ అధికారి సాగరిక గురువారం ఓ ప్రకటనలతో తెలిపారు. మామిడి నాట్లు మొదలుపెట్టిన వారు 3 సంవత్సరాల వరకు ప్రభుత్వం రాయితీ అందిస్తారని, మామిడి పంటకు పిచికారికి మెషీన్ తైవాన కలుపు తీసే మెషీన్ రైతులకు 50శాతం రాయితీ అందిస్తారని తెలిపారు. ఆసక్తి గల ఎస్సీ, ఎస్టీ మామిడి రైతులు దరఖాస్తు చేసుకోవాలని, ఈఅవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. పూర్తి సమాచారం కోసం ఉద్యానశాఖ అధికారి 97045 49466 నెంబర్‌ను సంప్రదించాలన్నారు.

సమస్యలు పరిష్కరించకుంటే 'సమ్మె'

విఆర్ఏ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు టి.అంజి

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: స్థానిక సిఐటియు కార్యాలయంలో గురువారం విఆర్ఏల సంఘం ముఖ్యనాయకుల సమావేశం జిల్లా ఉపాధ్యక్షుడు ఇర్ఫాన్ అధ్యక్షతన జరిగింది. సంఘం రాష్ట్ర అధ్యక్షుడు టి.అంజి, గౌరవాధ్యక్షులు చైతన్య మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రతిపక్ష నాయకుడుగా ఉన్నప్పుడు విజయవాడ ధర్నా చౌక్ వద్ద తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వారంలోపు విఆర్ఏలకు తెలంగాణా కన్నా రూ.1000లు ఎక్కువ జీతం ఇస్తామని, నమినీ సమస్య పరిష్కారం చేస్తామని, ప్రమోషన్లలో 70శాతం ఇస్తామని, టిఏ, డీఏలు రూ.3 నుంచి 500లకు పెంచుతామని ఇచ్చిన హామీలను మరిచారని గుర్తు చేశారు. అధికారం చేపట్టి నాలుగేళ్లు పూర్తి అయినా తమ సమస్యలను గురించి పట్టించుకున్న పాపాన పోలేదని విమర్శించారు. తమ సమస్యలు పరిష్కరించకుంటే ఈనెల 20వ తేదీ తరువాత రాష్ట్రవ్యాప్తంగా సమ్మెబాట పడతామని హెచ్చరించారు. అనంతరం తమ న్యాయమైన సమస్యలు పరిష్కారించాలని కోరుతూ డిఆర్ఓ రాజశేఖర్‌కు వినపతి పత్రాన్ని అదించారు. సమావేశంలో లక్ష్మణ్, అఫ్జల్, వినాయకుడు, ఇర్ఫాన్, దామోదర్, మల్లికార్జున, సుమంతు పాల్గొన్నారు.


డిఆర్ఒకు వినతిపత్రం అందిస్తున్న నాయకులు

బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి 'అంబేద్కర్'



ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్ రెడ్డి విజయవాడలో దేశంలో ఎక్కడా లేని విధంగా 125 అడుగుల డాక్టర బిఆర్.అంబేద్కర్ కాంస్య విగ్రహంను ఏర్పాటు చేస్తున్నారని చిత్తూరు ఎంపి ఎన్.రెడ్డెప్ప అన్నారు. గురువారం స్థానిక పిసిఆర్ జూనియర్ కళాశాలలో సామాజిక సమతా సంకల్పంలో భాగంగా ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్‌ను చిత్తూరు ఎంపి, జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులు, నగర మేయర్ అముద, డిఆర్ఓ ఎన్.రాజశేఖర్‌లతో కలసి ప్రారంభించారు. ఎంపి మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేనివిధంగా ముఖ్యమంత్రి విజయవాడలో సుమారు 20ఎకరాల విస్తీర్ణంలో 125 అడుగుల ఎత్తుగల మన భారత రాజ్యాంగం నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కాంస్య విగ్రహాన్ని సుమారు రూ.450కోట్లు ఖర్చు చేసి స్థాపించారని తెలిపారు. జెసి శ్రీనివాసులు మాట్లాడుతూ అంబేద్కర్ దేశంలో అట్టడుగు వర్గాల ఆశాజ్యోతి, బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి కృషి చేసిన మహానుభావుడని, అటువంటి మహనీయుని స్ఫూర్తిగా తీసుకోవాలని తెలిపారు. అనంతరం పిసిఆర్ జూనియర్ కళాశాలలో నాడు- నేడులో భాగంగా మంజూరైన ఆర్వో ప్లాంట్‌ను, ప్రారంభించారు. సోషల్ వెల్ఫేర్ డిడి రాజ్యలక్ష్మి, జెడ్పీ సిఈఓ ప్రభాకర్ రెడ్డి, బిసి కార్పొరేషన్ ఈడి శ్రీదేవి, కమీషనర్ అరుణ, డివిఎంసి సభ్యులు వి.రాజ్‌కుమార్, పి.బాబు, ఎ.దేవరాజులు పాల్గొన్నారు.

చిరు వ్యాపారులకు అండగా ఉంటాం : ఎంపి

జిల్లాలో 15,085 మందికి రూ.15.96 కోట్లు లబ్ది



ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్ : చిరువ్యాపారులకు అండగా రాష్ట్రప్రభుత్వం జగనన్న తోడు కార్యక్రమాన్ని అమలు చేయడం జరుగుతున్నదని చిత్తూరు పార్లమెంటు సభ్యులు ఎన్.రెడ్డప్ప పేర్కొన్నారు. వరుసగా 8వ విడత జగనన్న తోడు కింద పూర్తి వడ్డీ భారాన్ని ప్రభుత్వమే భరిస్తూ, ఒక్కొక్కరికి రూ.10,000, అంతకు పైగా 3,95,000 చిరువ్యాపారులకు రూ.417.94 కోట్ల వడ్డీలేని కొత్త రుణాలు, మొత్తం 16,73,576 మంది లబ్ధిదారుల్లో ఈ విడతలో చెల్లించాల్సిన 5.81లక్షల మంది లబ్ధిదారులకు రూ.13.64 కోట్ల వడ్డీ రీయింబర్స్మెంట్ కలిపి మొత్తం రూ.431.58 కోట్లను గురువారం సీఎం క్యాంప్ కార్యాలయంలో బటన్ నొక్కి లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి జమ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి చిత్తూరు జిల్లా సచివాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా చిత్తూరు పార్లమెంట్ సభ్యులు ఎన్.రెడ్డప్ప, జిల్లా కలెక్టర్ ఎస్.షన్మోహన్, జిల్లా జాయింట్‌కలెక్టర్ పి.శ్రీనివాసులు, డిఆర్ఓ ఎన్.రాజశేఖర్, జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. కలెక్టర్ ఎస్.షన్మోహన్ మాట్లాడుతూ జగనన్న తోడు కింద జిల్లాలో 15,085 మందికి రూ.15.96 కోట్లు లబ్ది చేకూరుతుందని, ఇందులో అర్బన్ పరిధిలో 4,347మంది లబ్ధిదారులకు రూ.4.60కోట్లు, గ్రామీణ ప్రాంతాలలోని 10,738మంది లబ్ధిదారులకు రూ.11.36 కోట్లు జమకావడం జరిగిందన్నారు. క్రమం తప్పకుండా బ్యాంక్ రుణాలను తిరిగి చెల్లించిన చిరువ్యాపారులకు, సాంప్రదాయ వృత్తి వ్యాపారులకు ప్రభుత్వం వడ్డీ తిరిగి చెల్లించే కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని 28,450 మందికి రూ.76.23 లక్షలు జమ కావడం జరిగిందని, ఇందులో అర్బన్ పరిధిలో 9,763 మంది లబ్ధిదారులకు రూ.26.16లక్షలు, గ్రామీణ ప్రాంతాలలోని 18,687 మంది లబ్ధిదారులకు రూ.50.07లక్షలు జమకావడం జరిగిందన్నారు. కార్యక్రమానికి జెడ్పీ మహిళా స్థాయి సంఘ చైర్‌పర్సన్ భారతి, డిఆర్డిఎ పిడి తులసి, జెడ్పీ సీఈఓ ప్రభాకర రెడ్డి, జిల్లా యువజన సంక్షేమ అధికారి ప్రదీప్‌కుమార్ పాల్గొన్నారు.



సంక్రాంతి సంబరాలకు నారావారిపల్లి ముస్తాబు

రేపు నారా, నందమూరి కుటుంబాలు రాక

ప్రజాశక్తి - రామచంద్రాపురం /చంద్రగిరి
తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు కుటుంబ సమేతంగా సంక్రాంతి సంబరాలకు తన స్వగ్రామమైన నారావారిపల్లెకు రానున్న సందర్భంగా పల్లె శరవేగంగా ముస్తాబవుతోంది. నారా కుటుంబంతో పాటు నందమూరి కుటుంబ సభ్యులూ రానున్నారు. భారతీయ సంస్కృతి సాంప్రదాయాలను అవలంబిస్తూ భావితరాలకు స్ఫూర్తిని ఇవ్వాలనే ధ్యేయంతో ప్రతి ఏడాదీ నారా చంద్రబాబు నాయుడు తమ కుటుంబ సభ్యులతో స్వగ్రామంలో గడపడం విశేషం. నారావారిపల్లె లోని బాబు ఇంటి ముందర రంగవల్లులతో తీర్చిదిద్దారు. సంక్రాంతి పర్వదినాలలో యువతకు ఆటల పోటీలు నిర్వహించడానికి మైదానం సిద్ధం చేస్తున్నారు. ఎన్నికలు దగ్గర అవుతుండటంతో ఆశావహులు, టిడిపి నాయకులు వివిధ ప్రాంతాల నుంచి భారీ ఎత్తున రానుండటంతో పార్కింగ్ స్థలాన్ని టిటిడి కళ్యాణ మండపం పక్కన సిద్ధం చేస్తున్నారు. నారా, నందమూరి కుటుంబాలకు పెద్ద ఎత్తున ఆహ్వానం పలికే విధంగా టిడిపి శ్రేణులు భారీ ఎత్తున నారావారిపల్లి నుండి శ్రీనివాస మంగాపురం వరకు కటౌట్లు/ఫ్లెక్సీలు ఏర్పాటు చేయనుండటంతో అధికారుల అనుమతికి వినతి పత్రాలు సమర్పించారు. నారా భువనేశ్వరితో బ్రాహ్మణి నందమూరి కుటుంబ సభ్యులు 12వ తేదీ నారావారిపల్లెకు చేరుకోనున్నారు. 13వ తారీఖున నారా చంద్రబాబు నాయుడు, నారా లోకేష్, బాలకృష్ణ నారావారిపల్లికి రానున్నారు. రాజకీయాలలో విసిగి వేసారిన నారా లోకేష్ ఉపశమనం కోసం తన మిత్రబృందంతో 14న ఉదయం పక్కనే ఉన్న గుట్ట ఎక్కి ట్రెక్కింగ్‌కి వెళ్ళనున్నారు. అదే రోజు సాయంత్రం ఇంటి ఆవరణలో ఫ్లాష్ డ్యాన్స్, భరతనాట్యము జరగనుంది. 14న రంగోలి, ఆటల పోటీలు, డీజే కోలాటాలతో పల్లె పరవళ్ళు తొక్కనుంది. ఆట పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు ప్రదానం చేయనున్నారు. 15వ తారీఖున కుటుంబ సభ్యులతో కలిసి తల్లిదండ్రుల సమాధుల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. అలాగే కులదేవత నాగాలమ్మకు పూజలు నిర్వహించనున్నారు. ఇంటి ఆవరణలో సాంప్రదాయ ఆటలైన గంగిరెద్దు, గొబ్బెమ్మ ఇతరత్రా కార్యక్రమాలు నిర్వహించనున్నారు. కార్యక్రమాల అనంతరం 16వ తారీఖున నారా చంద్రబాబునాయుడు, లోకేష్, బాలకృష్ణ తిరుగు ప్రయాణం కానున్నారు.

విజేతలను అభినందించిన ఎంపిడిఓ


వెదురుకుప్పంలో..

ప్రజాశక్తి- వెదురుకుప్పం: రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఆడుదాం ఆంధ్ర క్రీడాపోటీలు రెండవ రోజు గురువారం మండల కేంద్రం వెదురుకుప్పం హైస్కూల్ గ్రౌండ్‌లో జరిగాయి. ఎంపీడీవో ప్రేమ్ కుమార్ ఆధ్వర్యంలో 13 సచివాలయాలు నుంచి 13 జట్లు పోటీపడ్డాయి. మొదటి రోజు బ్యాట్మింటన్ పురుషుల మహిళా విభాగంలో పచ్చికాపల్లం బ్రాహ్మణపల్లి జట్లు విజయం సాధించాయి. వాలీబాల్‌లో 10జట్లు పోటీపడగా దేవరగుడిపల్లె జట్టు విజయం సాధించింది. కబడ్డీ పురుషుల విభాగంలో 11 జట్లు, మహిళా విభాగంలో 9జట్లు పోటీపడ్డాయి. పురుషుల విభాగంలో బ్రాహ్మణపల్లి మహిళా విభాగంలో తిరుమలయ్యపల్లి జట్లు విజయం సాధించాయి. అలాగే క్రికెట్ పోటీల్లో 13జట్లు పోటీ పడగా సెమీస్‌కి మాంబేడు, పాతగుంట, వెదురుకుప్పం జట్లు ఉన్నాయి. గెలుపొందిన జట్లను ఎంపీడీవో ప్రేమ్ కుమార్ అభినందించారు వీరు జిల్లాస్థాయిలో ఆటలు పోటీల్లో పాల్గొంటారని తెలియజేశారు.

కబడ్డీ పోటీలలో విజేత కోగిలేరు

పెద్దపంజాణి: ఆడదాం ఆంధ్ర మండలస్థాయి క్రీడల్లో భాగంగా గురువారం స్థానిక ఉన్నత పాఠశాల వేదికగా నిర్వహించిన కబడ్డీ పోటీలలో పురుషుల విభాగంలో కోగిలేరు జట్టు గెలుపొందినట్లు ఎంపీడీవో అబ్దుల్ రహీం తెలిపారు. బుధవారం నిర్వహించిన వాలీబాల్ మండలస్థాయి పోటీల్లో చలమంగళం జట్టు గెలుపొందగా, బ్యాడ్మింటన్ పురుషుల విభాగంలో కోగిలేరు జట్టు, మహిళల విభాగంలో నాగిరెడ్డిపల్లె జట్టు గెలుపొందాయి. అలాగే గురువారం నిర్వహించిన కబడ్డీ పోటీలలో మహిళల విభాగంలో కోగిలేరు, నాగిరెడ్డిపల్లె జట్లు ఫైనల్ మ్యాచ్‌లో తలపడగా నాగిరెడ్డిపల్లె జట్టు గెలుపొందింది. పురుషుల విభాగంలో కోగిలేరు, చలమంగళం జట్లు ఫైనల్ మ్యాచ్‌లో తలపడగా ఆట ప్రారంభమైన ఐదు నిమిషాల వ్యవధిలో చలమంగళం జట్టు క్రీడాకారులు అంపైర్ నిర్ణయాన్ని తప్పు పట్టడంతో మ్యాచ్ కొంత సమయం నిలిచిపోయింది. అంపైర్లు, అక్కడ ఉన్న అధికారులు, గ్రామపెద్దలు చలమంగళం క్రీడాకారులకు నచ్చజెప్పే ప్రయత్నం చేశారు. ఎంత చెప్పినా వినకుండా పోవడంతో 30 నిముషాల వ్యవధి ఇచ్చి క్రీడాకారులు మళ్లీ ఆడాలని అంపైర్లు సూచించారు. చలమంగళం జట్టు క్రీడాకారులు మైదానం నుండి వెళ్లిపోవడంతో సుమారు 40 నిముషాలు వేచి చూసి వారు రాకపోవడంతో అప్పటికి ఆట ప్రారంభమైనప్పటి నుండి ఐదు నిమిషాల వ్యవధిలో కోగిలేరు పది పాయింట్లు సాధించగా చలమంగళం 0 పాయింట్లు సాధించినట్లు అంపైర్లు తెలిపారు. దీంతో కోగిలేరు జట్టును మండలస్థాయి విజేతగా ప్రకటించారు. వాలీబాల్, బ్యాడ్మింటన్, కబడ్డీ పోటీలలో మండలస్థాయిలో గెలుపొందిన జట్లను నియోజకవర్గస్థాయికి పంపనున్నట్లు ఎంపీడీవో తెలిపారు. ఈకుటిస్ట్ శారద దేవి, పంచాయతీ కార్యదర్శి సుబ్రహ్మణ్యం, కోగిలేరు సర్పంచ్ రమేష్ బాబు, పీడీలు అన్నాదొరై, తులసీరామ్ పాల్గొన్నారు.


పెద్దపంజాణిలో..

క్రైం న్యూస్

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి

మరొకరికి తీవ్రగాయాలు

ప్రజాశక్తి- గంగవరం: మండలంలోని మారేడుపల్లి వద్ద గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందగా మరొకరు తీవ్రంగా గాయపడిన సంఘటన చోటు చేసుకుంది. ఎస్ఐ ప్రతాప్ రెడ్డి తెలిపిన సమాచారం మేరకు పలమనేరు పట్టణం నుంచి రాజేష్, నారాయణ, లోకేష్ ఒకే ద్విచక్రవాహనంలో ప్రయాణిస్తుండగా బొలెరో వాహనం వీరిని ఢీకొంది. ఈ ప్రమాదంలో రాజేష్ (47), నారాయణ (55) అక్కడికక్కడే మృతి చెందిగా లోకేష్ తీవ్రంగా గాయపడ్డారు. స్థానికులు పోలీసులకు సమాచారం అందించడంతో గాయపడిన లోకేష్‌ను వైద్యం నిమిత్తం తిరుపతి స్విమ్స్ తరలించారు. అలాగే మృతులను పోస్టుమార్టం నిమిత్తం పలమనేరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రమాదానికి కారణమైన బొలెరో వాహన డ్రైవర్‌ను అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. మృతులు పలమనేరు పట్టణంలోని ఐడిబిసి బ్యాంకు సమీపంలో మృతులు నివాసముంటున్నారు. పొట్టకూటి కోసం వెల్డింగ్ షాపును నిర్వహిస్తున్నారు. పని కోసం వెళుత్తుండా రోడ్డు ప్రమాదంలో మరణించారు. రాజేష్‌కు భార్య, కూతురు ఉన్నారు.

ముందస్తు సంక్రాంతి వేడుకలు



ప్రజాశక్తి- కార్వేటినగరం: ప్రజల్లో నూతన ఆనందోత్సవాలను నింపడానికే ముందస్తు సంక్రాంతి వేడుకలు జరుపుకున్నట్లు ప్రభుత్వ డిగ్రీకళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ విజయులురెడ్డి అన్నారు. గురువరం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ముందస్తు సంక్రాంతి వేడుకలను అధ్యాపకులతో పాటు విద్యార్థులు ఘనంగా జరుపుకున్నారు. ఈసందర్భంగా కళాశాల ఆవరణంలో బోగి మంటలు వేసి విద్యార్థులు గొబ్బిళ్లు తట్టారు. అలాగే విద్యార్థులతో పాటు అధ్యాపకులు సాంప్రదాయ దుస్తువులు ధరించి వేడుకల్లో పాల్గొన్నారు. అధ్యాపకులు డాక్టర్ ధనంజయరెడ్డి, బాలసుబ్రమణ్యం ఆచారి, సీఎన్ లత, సుబ్బారావు, బాబు, కార్తీక్, రాజశేఖర్, భార్గవి. విశ్వనాధం పాల్గొన్నారు.

'పరమహంస యోగానంద'లో..

శాంతిపురం:మండల పరిధిలోని పరమహంస యోగానంద విద్యాలయంలో అంగరంగ వైభవంగా సంక్రాంతి వేడుకలను నిర్వహించారు. ప్రిన్సిపల్ ఆజాద్ హుస్సేన్ మాట్లాడుతూ భోగి, సంక్రాంతి, కనుమ గొప్పతనం గురించి విద్యార్థులకు తెలిపారు.

హెల్త్ అండ్ వెల్నెస్ సెంటర్‌లో తనిఖీ



ప్రజాశక్తి- యాదమరి: గ్రామీణ ప్రాంతాల్లో నిర్మించిన వైయస్సార్ హెల్త్ అండ్ వెల్త్ సెంటర్లలోని నాణ్యత ప్రమాణాలు అధికారులు బృందం గురువారం తనిఖీ చేశారు. మండలంలోని జంగాలపల్లి హెల్త్ అండ్ వెల్నెస్ సెంటర్‌ను జాతీయ నాణ్యత ప్రమాణాల బృందం తనిఖీ చేసింది. గ్రామీణస్థాయిలో ప్రజలకు హెల్త్ అండ్ వెల్నెస్ సెంటర్ల ద్వారా అందిస్తున్న వైద్యసేవలు, వైద్య పరికరాల తనిఖీ నిమిత్తం ఈ బృంద సభ్యులు సెంటర్‌ను పరిశీలించారు. ఇందుకు సంబంధించి జాతీయస్థాయి నుంచి డాక్టర్ అర్జిత్ బెనర్జీ, డాక్టర్ కిరణ్ ఎస్‌జిలు వచ్చారు. వీరితోపాటు జిల్లా క్వాలిటీ కంట్రోల్ డాక్టర్ నిరంజన్ రెడ్డిలు విచ్చేశారు. యాదమరి వైద్యాధికారి డాక్టర్ సురేఖ సిహెచ్‌ఓ లక్ష్మీనారాయణ స్వాగతం పలికారు. ఈ జాతీయ నాణ్యత ప్రమాణాల అధికారుల బృందం వెల్నెస్ సెంటర్ ఎలా నిర్వహిస్తున్నారు, ఇక్కడ రోగులకు అందిస్తున్న వైద్యసేవలు రికార్డుల నిర్వహణ, హెల్త్ అండ్ వెల్నెస్ సెంటర్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్, మందులు, మాత్రలు గర్భవతులకు అందిస్తున్న వైద్యసేవలు తదితరాలను గురించి తెలుసుకున్నారు.

జిల్లాస్థాయి వకృత్వపోటీల్లో

భవ్యశ్రీకి ప్రథమ బహుమతి

జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ప్రధానం

ప్రజాశక్తి -గంగాధర నెల్లూరు: భారత రాజ్యాంగంలో డాక్టర్ అంబేద్కర్ పాత్ర అనే అంశంపై గురువారం చిత్తూరు నగర పిసీఆర్ హైస్కూల్లో జిల్లా స్థాయిలో నిర్వహించిన వకృత్వ పోటీల్లో గంగాధర నెల్లూరు మండలం నెల్లెపల్లి హైస్కూల్లో 10 తరగతి చదువుతున్న భవ్యశ్రీ పాల్గొనగా మొదటి బహుమతి కైవసం చేస్తుందని హెచ్ఎం సుబరత్నమ్మ, ఇంచార్జ్ హెచ్ఎం యుగంధర్ ఆచారి తెలిపారు. ఈనెల 19వ తేదీన భవ్యశ్రీ చిత్తూరు జిల్లా కలెక్టర్ షన్మోహన్ చేతుల మీదులుగా బహుమతి అందుకోనున్నట్లు వారు పేర్కొన్నారు. బహుమతి సాధించిన భవ్యశ్రీని హెచ్ఎం, టీచర్లు విద్యార్థులు అభినందించారు

'బాబు ష్యూరిటీ.. భవిష్యత్తు గ్యారెంటీ'

ప్రజాశక్తి- గంగవరం: గంగవరం పంచాయతీలలోని చౌడిరెడ్డిపల్లి, కరప్పల్లి, బత్తనపల్లి, లక్ష్మీపురం, జీడిమాకులపల్లి, కొంగోల్లపల్లి, మారేడుపల్లి, నల్లగుట్లపల్లి, గ్రామాలలో ఇంటింటికి తెలుగుదేశం, బాబు ష్యూరిటీ.. భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా మాజీ మంత్రి అమర్నాథ్ రెడ్డి గురువారం పర్యటించారు. ఈసందర్భంగా ఆయన ఇంటింటికీ వెళ్లి తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో చేపట్టబోయే కార్యక్రమాలను వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన వైసిపి ప్రభుత్వ వైఫల్యాలను వివరించారు. మండల అధ్యక్షులు సోమశేఖర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి ప్రతాప్ రెడ్డి, గిరిధర్ గోపాల్, యుగంధర్ నాయుడు పాల్గొన్నారు.

'టిడిపి తోనే బిసిల అభ్యున్నతి'

ప్రజాశక్తి- రామకుప్పం: రాష్ట్రంలో బీసీ కులాలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలంటే తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమవుతుందని రాష్ట్ర నాయిబ్రాహ్మణ సాధికార సమితి చైర్మన్ వైద్యం శాంతారామ్, కుప్పం నియోజకవర్గ పార్టీ పరిశీలకుడు గాజుల ఖాదర్ బాషా, రాష్ట్ర ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మునస్వామి, మండల అధ్యక్షుడు ఆనంద రెడ్డి పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రంలో టిడిపి కరపత్రాలను పంపిణీ చేశారు. బీసీ జయహో సమావేశాలను జయప్రదం చేయాలని కోరారు. రానున్న ఎన్నికల్లో కుప్పం నియోజకవర్గం నుండి చంద్రబాబు నాయుడుని లక్ష ఓట్ల మెజార్టీతో గెలిపించేందుకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. పార్టీ కార్యదర్శి నరసింహులు, మాజీ ఎంపీపీ ఆంజనేయ రెడ్డి, చిన్నికృష్ణ, నారాయణ చారి, రామమూర్తి పాల్గొన్నారు.

బహిరంగసభకు స్థల సేకరణలో తమ్ముళ్లు

ప్రజాశక్తి- గంగాధర నెల్లూరు: మాజీ సీఎం నారా చంద్రబాబు నాయుడు ఈనెల 19న రా.. కదిలిరా.. కార్యక్రమంలో భాగంగా గంగాధర నెల్లూరు నియోజకవర్గంలో జరగనున్న బహిరంగ సభకు రానున్నారు. ఈ సందర్భంగా గురువారం సభ ఏర్పాటు చేసుందుకు అనువైన స్థల సేకరణను రాష్ట్ర టిడిపి ఆర్గనైజింగ్ సెక్రటరీ భీమనేని చిట్టిబాబు నాయుడు, జిల్లా టిడిపి కార్యనిర్వాహణ కార్యదర్శి క్రిష్టమనాయుడు, జిల్లా యాదవసాధికార సమితి అధ్యక్షులు శ్రీధర్ యాదవ్, జిల్లా టిడిపి ఉపాధ్యక్షులు వెంకటేష్ స్థలపరిశీలన చేశారు. గంగాధర నెల్లూరు మండలంలోని రామానాయుడుపల్లి, నెల్లెపల్లి, ఎస్ఆర్.పురం మండలం క్షీరసముద్రం ప్రాంతాల్లో గురువారం స్థలపరిశీలన చేశారు. మండల టిడిపి అధ్యక్షుడు స్వామిదాస్, పార్లమెంట్ టిడిపి ఎస్సి సెల్ ప్రధాన కార్యదర్శి దేవసుందరం, నియోజకవర్గ టిడిపి ఎస్సి సెల్ అధ్యక్షుడు గుండయ్య, రాజశేఖర్ నాయుడు పాల్గొన్నారు.

కాలువ నిర్మాణ పనుల పరిశీలన



ప్రజాశక్తి- బైరెడ్డిపల్లి: పంచాయతీ పరిధిలోని చీలంపల్లి గ్రామంలో జరుగుతున్న డ్రైనేజీ కాలువ నిర్మాణ పనులను గురువారం ఎంపిపి మొగసాల రెడ్డప్ప పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు గ్రామంలోని పలు సమస్యలను ఎంపిపి దృష్టికి తీసుకువచ్చారు. వాటిని కూడా పరిశీలించి త్వరలోనే పరిష్కరిస్తామని తెలిపారు. అలాగే అర్హులైన ప్రతి ఒక్కరికి ఇంటిస్థలాలు ప్రభుత్వం అందిస్తుందని హామీ ఇచ్చారు.

నిత్యావసరాల పంపిణీ

ప్రజాశక్తి- కుప్పం: నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ విస్తరణ విభాగం కమిటీ సభ్యులు తోట భాస్కర్ నాయుడు జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఇందులో భాగంగా గుడుపల్లి మండలం గుత్తార్లపల్లి గ్రామ చుట్టుపక్కల పేద కుటుంబాలకు నెలకు సరిపడ్డ నిత్యావసర సరుకులను అందజేశారు. అలాగే కుప్పం పట్టణ పరిధిలో అన్న క్యాంటీన్‌లో అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు టిడిపి నాయకులు భాస్కర్ దంపతులను శాలువాతో సన్మానించి, కేక్ కట్ చేయించి జన్మదిన వేడుకలు నిర్వహించారు. అలాగే పట్టణ పరిధిలోని ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులకు పండ్లు, బ్రెడ్లు పంచి పెట్టారు. టిడిపి డాక్టర్ సురేష్‌బాబు, కన్నన్, సత్యేంద్ర శేఖర్, గోపీనాథ్, మంజునాథ్, సురేష్ పాల్గొన్నారు.

నిల్వ ఆధారిత ఆహార ఉత్పత్తుల పట్ల ఆసక్తి చూపాలి



సమావేశంలో మాట్లాడుతున్న డ్వామా పీడీ గంగాభవాని

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: నిల్వ ఆధారిత ఆహార ఉత్పత్తుల పట్ల ఆసక్తి చూపాలని చిత్తూరు డిఆర్డిఏ పిడి తులసి పేర్కొన్నారు. గురువారం చిత్తూరులోని జిల్లా సమాఖ్య సమావేశ మందిరంలో పిఎం ఎఫ్ఎంఈ లబ్ధిదారులు, రైతులకు నిల్వ ఆధారిత ఆహార ఉత్పత్తులపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా పిడి మాట్లాడుతూ నేడు ప్రపంచ దేశాలు చిరుధాన్యాల పట్ల ఆసక్తి చూపుతున్నాయని. దీంతో ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులకు మంచి డిమాండ్ నెలకొందన్నారు. ఈ పరిస్థితుల్లో సహజసిద్ధమైన వ్యవసాయ విధానంతో పండిన వ్యవసాయ ఉత్పత్తులు నిల్వ ఆధారిత ఉత్పత్తులుగా తయారు చేస్తే మంచి లాభాలు పొందే అవకాశం ఉందన్నారు. అయితే ఈ తయారీ విధానం పైన సంపూర్ణ పరిజ్ఞానం ఉండాలన్నారు. ఏ ఉత్పత్తి అయిన ఎక్కువ రోజులు నిల్వ ఉండి అందులో ఉన్న పోషకాలు సహజ సిద్ధంగా ఉంటే అలాంటి ఆహార ఉత్పత్తులకు ప్రపంచ దేశాల్లో మంచి మార్కెట్ ఉంటుందన్నారు. అయితే స్థానికంగా ఉన్న వనరులతోపాటు మార్కెటింగ్ సదుపాయాలను పరిగణలోకి తీసుకుని ఈ ఉత్పత్తుల తయారీకి మక్కువ చూపాలన్నారు. జిల్లాలో బెల్లం, వేరుశనగ, చింతపండు, మామిడితోపాటు ఇతర బేకరీ ఉత్పత్తులను ఈ తరహా విధానంలో తయారు చేయడానికి పరిస్థితులు అనుగుణంగా ఉన్నట్లు తెలిపారు. అయితే దీనిపైన సంపూర్ణ పరిజ్ఞానం ఉండాలని ఇందుకోసమే ఈ అవగాహన సదస్సును ఏర్పాటు చేసినట్లు చెప్పారు. దీనిపై మక్కువ ఉన్న రైతులకు ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు తదితర యూనిట్లు ఏర్పాటుకు సబ్సిడీ రుణాలను అందించడం జరుగుతుందన్నారు. ఇందులో యూనిట్ విలువలో 10 శాతం లబ్ధిదారుని వాటా చెల్లిస్తే 35 శాతం సబ్సిడీ, 55 శాతం రుణంగా అందించడం జరుగుతున్నారు. ఇది చక్కటి అవకాశమని ఇలాంటి ఆహార ఉత్పత్తుల తయారీ విధానం పైన పరిజ్ఞానం పెంచుకొని యూనిట్లు ఏర్పాటు చేస్తే మంచి లాభాలను పొందవచ్చు అన్నారు. ఈ సందర్భంగా అహుల్ జా సంస్థ ప్రతినిధులు సుభాష్ కిరణ్, కార్తీక్ నిల్వ ఆధారిత ఆహార ఉత్పత్తులను ఎలా చేయాలి, రుణ సదుపాయం, గ్రేడింగ్, మార్కెటింగ్‌పై క్షుణ్ణంగా వివరించారు. డిపిఎంలు వెంకటేష్, రవికుమార్, ఏపీఎంలు సూరి ,మధు, పలువురు రైతులు పీఎం ఎఫ్ఎంఈ లబ్ధిదారులు పాల్గొన్నారు.

బీసీ అభ్యర్థిగా పోటీ చేస్తా: సిఆర్ రాజన్



ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: బీసీ అభ్యర్థిగా తాను 2024 సార్వత్రిక ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా పోటీ చేయనున్నట్లు తెలుగుదేశం పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ సిఆర్ రాజన్ తెలిపారు. గురువారం నగరంలోని స్థానిక విజయదుర్గ కళ్యాణ మండపంలో సిఆర్ రాజన్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పలువురు తెలుగుదేశం ముఖ్యనాయకులు కార్యకర్తలు బీసీ నాయకులు, వన్నెకుల క్షత్రియ నేతలు అభిమానులు సిఆర్ రాజన్‌కు శుభాకాంక్షలు తెలిపారు. రాజన్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు పార్టీ విజయం కోసం అహర్నిశలు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఉమ్మడి జిల్లాలలో బీసీలకు ఏ నియోజకవర్గంలో నైనా అవకాశం కల్పిస్తానని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చారన్నారు. ఇందులో భాగంగా జిల్లాలో ఎక్కడైనా తాను పోటీ చేయనున్నట్లు తెలిపారు.

సంక్షిప్త వార్తలు

వికలాంగుడికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: స్థానిక కొంగారెడ్డిపల్లికి చెందిన తెలుగుదేశం సీనియర్ కార్యకర్త వికలాంగుడైన శంకరయ్యకు జిజేఎం ఛారిటబుల్ ఫౌండేషన్ నుండీ రూ.20 వేలు ఆర్థిక సాయాన్ని గురువారం స్థానిక లక్ష్మీనగర్ కాలనీలోని జిజేఎం ట్రస్ట్ కార్యాలయంలో జిజేఎం ట్రస్ట్ అధినేత గురజాల జగన్మోహన్ అందించారు. మాజీ కార్పొరేటర్ శేషాద్రి నాయుడు, మదన్, మూర్తి పాల్గొన్నారు.

వాలంటీర్లకు సంక్రాంతి కానుక

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: చిత్తూరు నియోజక వర్గంలోని వార్డు, గ్రామ వాలంటీర్లకు ఏపిఎస్ ఆర్‌టిసి వైఎస్ ఛైర్మెన్ విజయానందరెడ్డి గురువారం స్థానిక కొంగారెడ్డిపల్లిలోని వైఎస్ఆర్ కార్యాలయంలో సంక్రాంతి కానుకను పంపిణీ చేశారు. డిప్యూటీ మేయర్లు, కార్పొరేటర్లు, కో-ఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.

చంద్రశేఖర్ మృతికి సంతాపం

ప్రజాశక్తి - రామకుప్పం: తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత, రాష్ట్ర ఈడిగ సాధికార సమితి సభ్యుడు చంద్రశేఖర్ గురువారం అనారోగ్యంతో మృతిచెందాడు. విషయం తెలుసుకున్న టిడిపి జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు ఓ ప్రకటనలో తన సంతాపాన్ని వ్యక్తం చేశారు. చంద్రశేఖర్ తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి ఎనలేని కృషి చేశారని, ఆయన మరణం టిడిపికి తీరని లోటుని అన్నారు. మునస్వామి, ఆనంద్ రెడ్డి, ఆంజనేయ రెడ్డి, పత్ర నారాయణ, రామమూర్తి, సుబ్రి, గంట్లప్పా గౌడు, కామరాజ్ నాయక్, సత్య వెంకటరమణ, మంజు చంద్రశేఖర్ మృతదేహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి సంతాపం వ్యక్తం చేశారు.

ఉచిత పశు వైద్యశిబిరం

ప్రజాశక్తి- సోమల: మండలంలోని మేజర్ పంచాయతీ కేంద్రమైన కందూరు గ్రామానికి సంబంధించిన చింతపర్తివారిపల్లె గ్రామంలో గురువారం ఉచిత పశు వైద్యశిబిరాన్ని నిర్వహించారు. ప్రాంతీయ పశు వైద్యశాల ఏడి శ్రీనివాసులు నాయుడు ఆధ్వర్యంలో వైద్యాధికారిని చందన ప్రియ గాలికుంటు వ్యాధి, పిడుదల నివారణ, నట్టల నివారణ టీకాలను పశువులకు వేశారు. గర్భకోస వ్యాధితో బాధపడుతున్న పశువులకు చికిత్స అందించారు. సహదేవ, సురేష్, సుధాకర్, పశువైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఆకుల శివకు మాతృవియోగం

ప్రజాశక్తి- కార్వేటినగరం: ప్రముఖ సినీ డైరెక్టర్ ఆకుల శివ మాతృమూర్తి మునిలక్ష్మమ్మ (92) కొన్నాళ్లుగా అనారోగ్యంతో బాధపడుతూ గురువారం మృతి చెందారు. సమాచారం అందుకున్న పలువురు ప్రముఖులు గ్రామానికి వెళ్లి మునిలక్ష్మమ్మ మృత దేహానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. అలాగే ఎంపీపీ లత, జిల్లా ప్రధాన కార్యదర్శి బాలజీ, పుత్తూరు మున్సిపల్ చైర్మన్ హరి, బలిజ సంఘం నాయకులు గోపిరాయల్, మాజీ మండల కన్వీనర్ ధనంజయవర్మ. టీకేఎం పేట సర్పంచ్ గోవిందమ్మ, మాజీ సర్పంచ్లు కుప్పారెడ్డి, గోవిందస్వామి, ఎంపీటీసీ ధన్రాజ్ కుటుంబ సభ్యులను ఓదార్చారు.

నిర్మాణ పనుల నాణ్యత పరిశీలన



ప్రజాశక్తి- పెద్దపంజాణి: మండలంలోని కోగిలేరు గ్రామపంచాయతీ పరిధిలోని బసవరాజుకండ్రిగ, పొట్టగానిపల్లి గ్రామాల్లో జీజీఎంపీ నిధులతో చేపట్టిన మురుగునీటి కాలువ పనులను గురువారం ఆర్డబ్ల్యూఎస్ క్యూసీ డీఈ శ్రీనివాసులు పరిశీలించారు. ఈసందర్భంగా మురుగునీటి కాలువల నాణ్యతను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అలాగే ఇకపై మురుగునీటి కాలువలను చేపడితే ఎస్టిమేషన్ల కంటే పొడవులను కొంతమేరకు తగ్గించి కాలువలపై స్లాబులను వేయించాలని అధికారులకు సూచించారు. ఆర్డబ్ల్యూఎస్ డీఈ రవికిరణ్, ఏఈ నందకుమార్, సర్పంచ్ రమేష్ బాబు, నాయకులు గురునాథ్ రెడ్డి, నాథముని పాల్గొన్నారు.

వైసిపి కుటుంబానికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి - రామకుప్పం: మండల పరిధిలోని ననియాల తాండ గ్రామానికి చెందిన వైసిపి కార్యకర్త లక్ష్మణ్ నాయక్ అనారోగ్యంతో మృతిచెందాడు. చిత్తూరు జిల్లా ఎమ్మెల్సీ భరత్ ఆదేశాలతో వారి కుటుంబ సభ్యులకు తక్షణ సాయంగా రూ.10వేలు స్థానిక నాయకులు అందించారు. ఆయన భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎంపీపీ సుబ్రహ్మణ్యం, వైసీపి మండల కన్వీనర్ బాబురెడ్డి, చంద్రారెడ్డి, హేమచంద్రారెడ్డి, మురుగేష్, కేశవరెడ్డి, భూషణ్ నాయక్ పాల్గొన్నారు.

సిఐటియు కార్యాలయం ప్రారంభం

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : ఎంబి రోడ్డులో సిఐటియు కార్యాలయాన్ని సిఐటియు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జీబిఎస్ మణ్యం, కందారపు మురళి, అంగన్‌వాడీ అధ్యక్షులు విజయకుమారి, కార్యదర్శి మునికుమారి చేతుల మీదుగా గురువారం ప్రారంభించారు. ప్రారంభోత్సవ సభ నాయకులు ఆర్.వెంకటేష్ అధ్యక్షతన జరిగింది. కందారపు మురళి మాట్లాడుతూ పుత్తూరులో సిఐటియు కార్యాలయానికి రామ్మూర్తిరెడ్డి సొంత భవనాన్ని ఇవ్వడం వల్ల కార్మికులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. కార్మికులకు ఏ కష్టం వచ్చినా సిఐటియు అండగా ఉంటుందన్నారు. రామ్మూర్తిరెడ్డి మాట్లాడుతూ సిఐటియు చేస్తున్న పోరాటాలను దగ్గరగా చూస్తున్నానని, పేదలకు, కార్మికులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటున్నాయన్నారు. తన భవనం పేదల పోరాటానికి ఉపయోగపడటం ఎంతో ఆనందంగా ఉందన్నారు. యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్ఎస్‌నాయుడు, మునిరత్నం, ఎల్ఐసి యూనియన్ కార్యదర్శి లక్ష్మణ్‌కుమార్, దస్తగిరి, ఆటో యూనియన్ కార్యదర్శి పురుషోత్తం, విజయ్ తదితరులు పాల్గొన్నారు.



మత్స్య సంపద అభివృద్ధికి కృషి

ప్రజాశక్తి-పెద్దపంజాణి
కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మత్స్య సంపద అభివృద్ధికి చేయూతనందిస్తున్నాయని కొళత్తూరు సర్పంచ్ రవికుమార్ అన్నారు. గురువారం ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన పథకంలో భాగంగా ఉచితంగా చేపలన పంపిణీ చేశారు. పంచాయతీలోని మత్స్య సంపద సంఘానికి చెందిన చెరువులైన చెన్నారెడ్డిపల్లి, సోలింపల్లి, పూలకుంట, మద్దలకుంట, శెట్టివారిపల్లి చెరువులలో 23,026 వేల చేప పిల్లలను వదిలిపెట్టినట్లు తెలిపారు. ప్రభుత్వం చేప పిల్లలను ఉచితంగా చెరువులలో వదిలిపెట్టడం పట్ల స్థానిక మత్స్యకారులు హర్షం వ్యక్తం చేసినట్లు తెలిపారు. రాయలపేట మత్స్య సహకార సంఘం అధ్యక్షులు, సభ్యులు, సహాయ మత్స్య పర్యవేక్షకులు పావణి, ఉదయ్ కుమార్ పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా యావన్మందికి తెలియ జేయడమేమనగా చిత్తూరు జిల్లా, రొంపిచెర్ల, పాల్యం వీధి, డోర్ నెం.1-67 నందు కాపురం గల బి.బలరామిరెడ్డి గారి కుమారుడు భూమిరెడ్డి హేమంత్‌రెడ్డి తరపున తెలియజేయునది ఏమనగా తను క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తిని తేది: 05.12.2020 డాక్యుమెంట్ నెంబరు 1178/2020 ద్వారా విక్రయం పొంది స్వాధీన, అనుభవములో కలదు. సదరు ఆస్తి యొక్క మూలదార ఒరిజిన విక్రయ దస్తావేజు తేది: 05.02.1998 డాక్యుమెంట్ నెంబరు 95/1998 గల దస్తావేజు తేది: 14.12.2023న 9.30 గం॥లకు రొంపిచెర్ల బస్టాండ్ వద్ద గల జిరాక్స్ షాపు దగ్గర దారి పోయినది. సదరు విషయమై రొంపిచెర్ల పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు చేయగా వారు తేది: 30.12.2023న "నాన్ ట్రేసబుల్" సర్టిఫికేట్ జారీ చేసియున్నారు.సదరు దస్తావేజు ఎవరికైనా దొరికిన యెడల, క్రింది అడ్రస్‌కు అందజేసిన వారికి తగిన పారితోషికం ఇవ్వబడును మరియు సదరు పత్రమును దుర్వినియోగం చేసుకొని చేయు క్రయ, విక్రయ చెల్లనేరవు మరియు సదరు పత్రం, ఆస్తిపై ఎవరికైనా అభ్యంతరములు, తగాదాలు వగైరాలు వున్న యెడల ఈ ప్రకటన వెలువడిన 7 రోజులలోపు క్రింది చిరునామాకు వ్రాత పూర్వకంగా తెలియ జేయగలరు. అనంతరం వచ్చు అభ్యంతరములు, ఆక్షేపణలు పరిశీలించ బడవు.

SCHEDULE: Chittoor Registration District, Chinnagottigallu Sub-District, Rompicherla Mandal, Bommaiah gari palli village accounts survey No.129 in that site constructed RCC building Door No.6-129, bounded on the East: Vacant site of B.Maimunnisa Bee; West: House of Munagala Bharathamma; North: Drainage channel; South: Veterinary Hospital Road; In between measuring: East to west 12 ft. or 3.660 mts.; North to south 60 ft. or 18.300 mts.; Admeasuring 720 sq. ft. or 80 sq. yards.

A.SURESH, LLM., MBA.,
Advocate
Office : Door No.19-42-S8-620, Raja Reddy Colony, S.T.V. Nagar, Tirupathi - 517 501

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
రహదారులు మరియు భవనముల శాఖ

'e' ప్రొక్యూర్మెంట్ షార్ట్ టెండర్ నోటీసు నిట్ నెంబర్.115 మరియు 116 /ఇఇ (ర.భ) చిత్తూర్/టీ.ఓ/2023-24, తేది: 11- 01- 2024

చిత్తూరు (ర.భ) డివిజన్ పరిధిలోని (2) రెండు పనులకి గాను సుమారు రూ. 72.00 లక్షల/- అంచనాతో 2023 సంవత్సరమునకు గాను, 'e' ప్రొక్యూర్మెంట్ ఫ్లాట్ ఫారం క్రింద ఆన్‌లైన్ టెండర్లు ఆహ్వానించడమైనది. టెండరుదార్లు తమ టెండర్లను తేదీలు : 12.01.2024 మధ్యాహ్నం 3.00 గంటల నుండి 18.01.2024 గం॥ 3.30 ని॥ వరకు దాఖలు చేయవచ్చును. తదుపరి వివరములకు, ఈ కార్యాలయము పని వేళలయందు పొందవచ్చును. మార్పులు, చేర్పులు మరియు రద్దు చేయు అధికారము కార్యనిర్వాహక ఇంజినీరు వారికి కలదు.

సం/- కార్యనిర్వాహక ఇంజినీరు,
(ర.భ.) విభాగము, చిత్తూరు.